
APTEL/25/A2843

# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం   తెలుగు పత్రిక

సంపుటి :01  సంచిక :38  ప్రకాశం  ఆదివారం  02-11-2025  పేజీలు:4  వెల:2/-



## రహదారికి తాత్కాలిక మరమ్మతులు

టంగుటూరు-పొదిలి ఆర్‌అండ్‌బీ రహదారి మర్రిపూడి చెరువు కట్ట కింద కోనేరుల వద్ద అత్యంత ప్రమాదకరంగా తయారైంది. తుఫాన్‌తో మర్రిపూడి చెరువు పూర్తిస్థాయిలో నిండటంతో కట్ట కింద ఉన్న కోనేరులలోకి సమృద్ధిగా నీటి ఊట చేరింది. 40 ఏళ్ల క్రితం నిర్మించిన రక్షణ గోడలు కూలిపోవడంతో అంచులు విరిగిపడి భారీ వాహనాలు కోనేరులో పడిపోయే ప్రమాదం ఏర్పడింది. ఏమాత్రం ఆదమరిస్తే ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో శుక్రువారం మర్రిపూడి పర్యటనకు వచ్చిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి దృష్టికి పలువురు రోడ్డు దుస్థితిని తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి వెంటనే ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఆర్‌అండ్‌బీ డీఈ ఆనందరావుని ఫోన్‌లో ఆదేశించారు. జిల్లా పర్యటనలో ఉన్న ఆర్‌అండ్‌బీ సీఈ శేషకుమా ర్ మంత్రి ఆదేశాల మేరకు హుటాహుటిన వచ్చి రహదారిని పరిశీలించారు. కోనేరులను పూడ్చేందుకు అంచనాలను రూపొందించాలని అధ్వానంగా ఉన్న టంగుటూరు-పొదిలి రహదారి అభివృద్ధికి సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని సీఈ ఆదేశించారు. తాత్కాలికంగా కుంగిపోయిన రోడ్డుకు మెటల్ డస్టుతో మరమ్మతులు చేయించారు. పడిపోయిన రక్షణ గోడల పక్కనే ఇసుక బస్తాలను ఏర్పాటు చేసి రేడియం స్టిక్కర్లు అతికించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని డీఈ ఆనందరావు తెలిపారు. సీఈ వెంట ఎస్ఈ రవినాయక్, ఈఈ గోపీనాయక్ ఉన్నారు.

## కంభం చెరువు ప్రవాహాన్ని



క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....

కంభం మండలంలోని కంభం చెరువు అలుగును సందర్శిం చి వరద నీటి ప్రవాహాన్ని స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డితో కలసి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మార్కాపురం ఇంచార్జి సబ్ కలెక్టర్, ఇరిగేషన్, ప్రాజెక్టు ఎస్ఈ లు, గిద్దలూరు టైగర్ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలుఅభివృద్ధి కార్యక్రమాలకు



పలుఅభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన...


క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి వలేటివారిపాలెం:- మండలంలోని శ్రీ మాలకొండ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలనునిర్వహించిప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరీ నాగేశ్వరరావు రావు అన్నారు. మాలకొండలో రూ. 8 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆర్ సి సి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి , రూ. 7 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న నూతన టాయిలెట్ కాం ప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమంలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిచంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## క్లోరినేషన్ కార్యక్రమం



2 లో

## శ్రీ పొట్టి శ్రీరాములకు నివాళ్ళు



2 లో

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



ఉలవపాడు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,మండల:- కేంద్రమైనఉలవపాడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా అమరజీవి.శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు ఉలవపాడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాపనపల్లి సుబ్రహ్మణ్యం. మాట్లాడుతూ అమరజీవి ఆంధ్ర రాష్ట్ర త్యాగశీలి. శ్రీ పొట్టి రాములు (1901 మార్చి 16 - 1952 డిసెంబరు 15) ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమర ణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు. ఆంధ్రులకు ప్రాత:. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అని ఆయన అన్నారు అనంతరం ఆయన విగ్రహానికిమండల అధ్యక్షులు. బాపనపల్లి సుబ్రహ్మణ్యం. కార్యదర్శి. పొన్నూరు రామాంజనేయులు కోశాధికారి మేడ అర్జున్ కుమార్.ఉప కోశాధికారి దివ్యానందగుప్త. మండలంలోని కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా నివాళులు



గుడ్లూరు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,:- ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద గుడ్లూరు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆ మహనీయునికి పూలమాలలు వేసి నివాళులు కార్యక్రమం శనివారం జరిగింది.ఈ కార్యక్రమానికి సిఐమంగారావు ఎస్సై వెంకట్రావు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆ మహనీయునికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జోహార్ అనే నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమరా మాల్యాద్రి, గుడ్లూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఇన్నమూరి ప్రమీల సుధాకర్, నేత్రపురి శ్రీరామసేవక్ కార్యనిర్వాహకులు ఎయిర్టెల్ చిన్న, ఆర్యవైశ్య యూత్ సభ్యులు గొల్ల అచ్యుత్ మణి, గుర్రం శశిదర్, కొత్తూరి. అనీష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్లోరినేషన్ కార్యక్రమం



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి వలేటివారిపాలెం, మండలం లోని శాఖవరంలో క్లోరినేషన్ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఇ ఓ ఆర్ డి నారాయణ రావు మాట్లాడుతూ పరిసరాల ప రిశుభ్రత ను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత ఉం టే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. పంచాయతీ పరిధిలోని ఆ యా ప్రాంతాలలో కోరినషన్ కార్యక్రమం జరిగిందని అన్నారు. ఈ కా ర్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, తదితరులు పా ల్గొన్నారు.

# శ్రీ పొట్టి శ్రీరాములకు నివాళ్ళు



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ కందుకూరు రూర:-
లఆంధ్ర రాష్ట్ర అవత రణ దినోత్సవ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్ లో ఆధ్వర్యంలో అమ రజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళుల ను శనివారం అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ అన్వర్ భాషా, పట్ట ణ ఎస్ఐ శివ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుల పరామర్శ



ఉలవపాడు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,:-
మండల కేంద్రమైన ఉలవపాడులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ మాజీ వార్డు సభ్యులు రాయపాటి శివ ఇటీవల హైదరాబాదులో హార్ట్ ఓపెన్ సర్జరీ చేయుంచు కోని ఇంటికి వచ్చి విశ్రాంతి పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయ స్ ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆయన ను శనివా రం పరామర్శించారు. ఆయనవెంట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఉన్నారు.

# సీఎం చేతులు మీదుగా




**సీఎం చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా కందుకూరు మున్సిపల్ కమిషనర్ అనూష పురస్కారం**

నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి, మోంథ తుఫాను సమయంలో ఉత్తమ సేవలను అందించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పురస్కారం ను కందు కూరు మున్సిపల్ కమిషనర్ అనూష శనివారం అందుకున్నారు. ఆమె గతంలో కందుకూరు మున్సిపల్ కమిషనర్ గా పురపాలక ప్రజలకు ఉ త్తమమైన సేవలను అందించారు.

# పంట నష్టపరిహారాన్ని అందజేయాలి...

- పంట నష్టపరిహారాన్ని రైతులకు అందజేయాలి..
- వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్...



ఉలవపాడు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:- ఇటీవల తుఫాన్ కారణంగా ఉలవపాడు మండలం లోని అలగాయపాలెం పరిసర ప్రాంతాలలో దెబ్బతిన్న చామ గడ్డ పంటను పరిశీలించి పంట నష్టపోయిన రైతుల కు త్వరితగితన పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి రైతులను ఆదుకో వాలని మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ కూటమి ప్రభుత్వా నిడిమాండ్ చే శారు. మండలంలో అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న పలువురు నాయకులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉలవపా డు మండలం నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొ న్నారు.

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

**శ్రీసీతారాములస్వామి దేవాలయవిగ్రహ ప్రతిష్ట కార్యక్రమం**



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి ఉలవపాడు, మండలంలోని కరేడు పంచాయతీ లో అలగాయపాలెం గ్రామంలో శ్రీ సీతారాముల వారిదేవాలయము, విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది.దేవుని ఆశీర్వాదాలు తీసుకోన్న కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులుబుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు.ఈ కార్యక్ర మంలో ఉలవపాడు మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, యుంపిపి దంపతులు వాయిల మంగమ్మ, తిరుప తి ,పార్టీ నాయకులు రావులకోల్లు బ్రహ్మానందం గారు, కోటు కోటిలిం గం, గణేశం గంగిరెడ్డి, చీమల రాజా ,అప్పనబోయిన రాజేష్, తల్లప నేని గోపి ,అమ్మనభ్రోలు బ్రహ్మయ్య, వెలిచెర్ల చంద్రశేఖర్, కోటు కోట య్య, మద్దసాని నవీన్, సయ్యద్ ఫజిల్ ,చేవూరి శ్రీనివాసమూర్తి, మండ ల నాయకులు బాల బ్రహ్మయ్య, మానం సుబ్బారావు, సన్నెభోయిన సు ధాకర్ ,తెడ్డు శ్రీనివాసరేడ్డి ,అమ్మనభ్రోలు వెంగళరావు ,సయ్యద్ దస్తగి రి సాహెబ్ ,ఇతర గ్రామస్తులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎఫ్.డబ్ల్యూ.ఏ - 2025



- ఎఫ్.డబ్లూ.ఏ - 2025 అవార్డు అందుకున్న ప్రొఫెసర్ బీసవేశ్వర రావు
- అభినంధనలు తెలిపిన మిత్రులు, శ్రేయోభిలాషులు

ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:-
మచిలీపట్నం లోని కృష్ణా యూనివర్సిటీ నందు రెక్టారు గాను, కెమిస్ట్రీ విభాగం నందు సీనియర్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న మండవ వెంకట బసవేశ్వర రావును ఫోరం ఆఫ్ వరల్డ్ అకాడమీషియన్స్ సంస్థ దేశ వ్యా ప్తంగా విధి నిర్వహణలో ఉన్న విశ్వ విద్యాలయాల ప్రొఫెసర్ల నుంచి ప ద్మ విభూషణ్ డాక్టర్ మురళీ మనోహర్ జోషి ఉత్తమ అధ్యాపక అవార్డు - 2025కు ఎంపిక చేయడం జరిగింది. శుక్ర, శని వారాలలో రెండు రో జుల పాటు న్యూఢిల్లీలో జరిగిన ఫోరం ఆఫ్ వరల్డ్ అకాడమీషియన్స్ ప్రోగ్రాం ముగిసిన అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి, బి.జే.పి సీనియర్ నేత, పద్మ విభూషణ్ డాక్టర్ మురళీ మనోహర్ జోషి చేతుల మీదుగా ప్రొఫెసర్ ఎం. వి. బసవేశ్వర రావు ఈ అవార్డును అందు కున్నారు. విద్యా విభాగం నందు 30 సంవత్సరాల నుండి తొలుత ఆచార్య నాగా ర్జున యూనివర్సిటీ నందు, ఆ తరువాత కృష్ణా యూనివర్సిటీ నందు ప్రొఫెసర్ గా పని చేసిన ప్రొఫెసర్ బసవేశ్వర రావు ఎందరో మట్టిలో మాణిక్యాలను, మేధావులను తీర్చి దిద్దిన ఘనతను సంపాదించు కున్నా రు. అంతే కాకుండా ఎందరో విద్యార్థులు దేశ, విదేశాలలో ఉన్నత స్థా యిలో పని చేస్తూ ఘనమైన కీర్తిని ఆయనకు అందించారు. ఆయన విద్యా లోకానికి చేసిన అత్యుత్తమ సేవలను గుర్తించిన ఎఫ్.డబ్లూ.ఏ వి భాగం ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల పలువురు విద్యా వేత్తలు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సహజంగా ఒక్కో రకమైన సేవకు ఒక రకమైన అవార్డు ఉంటుందని,సమాజాన్నే సంస్క రించే ఉపాధ్యాయ, అధ్యాపక లోకం నందు సభ్యులుగా ఉంటూ, సమా జాభివృద్ధి కోసం పలువురు చేస్తున్న నిరూపమాన సేవల గురించి లెక్క కట్ట లేనివని, కేవలం విద్యార్థి లోకానికే కాకుండా ప్రజా సంక్షేమం కోసం తనవంతుగా కృషి చేస్తున్న ప్రొఫెసర్ మండవ. వెంకట బసవేశ్వ ర రావుకు సముచితమైన అవార్డు దక్కడం హర్షించ దగిన విషయమని విశ్రాంత ఐ.ఏ.ఎఫ్ అధికారి, ఇంటర్ నేషనల్ క్వాలిటీ లైఫ్, సోలార్ ఎనర్జీ ఎక్స్ ప్లోరర్ పి. సుభాష్ చంద్ర బోస్, ఇండియన్ రైల్వే విశ్రాంత అధికారిణి పి.వి.లక్ష్మీ, నెల్లూరు జిల్లా కాపు - బలిజ సంక్షేమ సేన అధ్య క్షులు డాక్టర్ సుధా మాధవ్, ఉపాధ్యక్షురాలు శైలజా నాయుడు, ఏ.కే.యూ దినసరి వేతన ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మాల్యాద్రి నాయుడు, కందుకూరు లోని వివేకానంద బి.ఎడ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గుట్లపల్లి. వీరబాబు, విశ్రాంత ఉపాధ్యా యులు డాక్టర్ పి. రవీందర్ తోపాటు మరికొంత మంది ప్రొఫెసర్ బసవేశ్వర రావు శ్రేయోభిలాషులు, సహచర ప్రొఫెసర్లు, మిత్రులు. ఆ యనకు హృదయ పూర్వక అభినంధనలు తెలిపారు. భవిష్యత్ లో ప్రొ ఫెసర్ ఎం. వి. బసవేశ్వర రావు అత్యున్నత స్థానాలను అలంకరించి విద్యా విభాగానికి ఇంకా అత్యుత్తమ మైన సేవలను అందించాలని ప లువురు అకాంక్షించారు.

# పేదల సేవలో కూటమి ప్రభుత్వం



3 లో

# పేదల సేవలో కూటమి ప్రభుత్వం



ఏడుపదుల వయసులోనూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన కు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై శంకర్రావు, ఈవోపీఆర్డి నారాయణ, వలేటివారిపాలెం మండలం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, చెరువుపల్లి మాల్యాద్రి, ప్రగడ శ్రీనివాసులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున, కూడలి భాస్కర్, పాలేటి రవి, భరత్, నరేష్, దత్తాత్రేయ, రాయుడు, శనివారపు మాల్యాద్రి, కామినేని అశోక్, కామినేని వీరయ్య మండలంలోని ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు కూటమి పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సదాచారంతోనే జీవిత సాఫల్యం





ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ఎం వి ఎస్ శాస్త్రి

ఆచార వ్యవహారాలు సంస్కృతీ సంప్రదాయాలు ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి, పెద్దలు ఏర్పరచిన కట్టుబాట్లు.. నీతి నియమాలు ,. సత్యం ధర్మం నీతి న్యాయం విధి నిషేధాలు పాటించవలసిన అనుసరించవలసిన జీవిత నియమాలు వీటన్నింటి సమాహారమే సదాచారమని సనాతన ధర్మంలో ఇవన్నీ భాగమని భాగవత ప్రచార సేవాసమితి అధ్యక్షులు మాజేటి వెంకట సుబ్బయ్య శాస్త్రి పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కొత్తపట్నం మండలం అల్లూరులోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లీశ్వర స్వామి వారి ఆలయంలో ఏర్పాటైన కార్తీక మాస ప్రవచన సప్తాహ కార్యక్రమంలో ఎం వి ఎస్ శాస్త్రి పాల్గొని జీవిత సాఫల్య మార్గం సదాచారం అనే అంశంపై ప్రసంగించారు. సదాచారాన్ని ఎవరైనా పాటించవచ్చని ఆయన తెలిపారు. సదాచారాన్ని పాటించడం వల్ల జన్మ ధన్యమవుతుందని పేర్కొన్నారు. వేద కాలం నుండి నేటి వరకు,. పెద్దలు ప్రవచించిన మంచి విషయాలను నీతి నియమాలను పాటించడం వల్ల మానవ జీవితం ధన్యత చెందుతుందని శాస్త్రి వివరించారు. కాలానుగుణంగా మంచి విషయాలను నేర్చుకుంటూ ఆదర్శ మానవులుగా మనుగడ సాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శాస్త్రి ప్రబోధించారు, టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకాశం జి ల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ..విశ్వ కళా భారతి అధ్య క్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ ,. కార్యక్రమాన్ని పర్యవే క్షించారు. మల్లీశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు జెట్టి పట్టాభి రామిరెడ్డి, శ్రీమతి గౌరీకుమారి. జెట్టి హరిశ్చంద్రారెడ్డి, శ్రీమతి రమాదేవి తదితరు లు కార్యక్రమాన్ని పర్యవేక్షించడంతోపాటు ఎం వి ఎస్ శాస్త్రిని ఘనం గా సత్కరించారు. శివ సహస్రనామ పారాయణ.. విష్ణు సహస్రనామ పారాయణ . భజన సంకీర్తనల ఆలాపన కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు భక్తులకు తీర్థప్రసాదాలను అంద చేశారు. కార్తీకమాస ప్రత్యేక ప్రవచన కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు శివ భక్తుల గాధలు అనే అంశంపై ఎం వి ఎస్ శాస్త్రిచే ప్రసంగ కార్యక్రమం జరుగుతుందని ,. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు కోరారు.



# 5 న శ్రీగిరిలో అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం:



- శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి

ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి, నగరములోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నవంబర్ 4, 5 తేదీలలో కార్తీక మాస ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి , కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు వెల్లడించారు. 4 వ తేదీ మంగళ వారం సాయంత్రం అంకురార్పణ, ఉక్త హోమం జరుగుతాయి. కార్తీక పౌర్ణమి పర్వ దినాన్ని పురస్కరించుకుని 5 వ తేదీ బుధ వారం ఉదయం కుంభ పూజ, పూర్ణాహుతి, 9.30 గంటలకు శ్రీవారికి అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం, సాయంత్రం 6 గంటలకు కార్తీక దీపోత్సవం జరుగుతాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రతినిధులు కోరారు. ఆర్జిత సేవల కార్యక్రమాలలో పాల్గొన దలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు సూచించారు

# కోటి సంతకాల సేకరణ










## వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా

క్రైమ్ కౌంటర్ న్యూస్ :- ప్రకాశం జిల్లాప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగం గా తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లె గ్రామంలో మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు , పాల్గొన్నారు.కోటి సంతకాల ప్రజా ఉద్యమం ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు....

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి వ్యాస రచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో కందుకూరు మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి 52 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ మరియు క్విట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఎం నరసింహమూర్తి మాట్లాడుతూ ఆయా విభాగాలలో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రమణయ్య, పి ప్రసాదరావు, ఎస్ మాదవరెడ్డి, సీఆర్ఎం టీచర్ ఎం.వి రమణారెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫెన్షన్ పంపిణీ కార్యక్రమం

అంచూరి వెంకట్ రెడ్డి
(పామూరు మండలం టిడిపి ఉపాధ్యక్షులు) పామూరు, నవంబర్ 1, క్రైం కౌంటర్ కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాలు మేరకు పామూరు పట్టణ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి ఉపాధ్యక్షులు అంచూరి వెంకట్ రెడ్డి పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మాలపాటి వెంకటేశ్వర్ రెడ్డి,ఇర్రి శ్రీనివాస్ రెడ్డి, తోట రవి కుమార్, మండ్ల మల్లికార్జున, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదులకు బీమా



క్రైమ్ కౌంటర్ న్యూస్:-
రాష్ట్రంలోని న్యాయవాదులకు బీమా పథకం వర్తింపజేయాలని రాష్ట్ర బార్ కౌన్సి ల్ నిర్ణయించింది. ఏక కాల చెల్లింపు కింద న్యాయవాదులు కొంత మొత్తాన్ని ప్రీమియంగా చెల్లించాలి. ఈ రోజు నుంచి డిసెంబర్ 31వ తేదీలోగా బార్ కౌ న్సిల్ లో దరఖాస్తులు సమర్పించాలి...

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో..



ఆకుపాటి వెంకటేష్ ,పామూరు, నవంబర్ 1, క్రైం కౌంటర్ పామూరు పట్టణం లోని విరాట్ నగర్ నందు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో దాతలు బొగ్గవరపు సాయి బ్రహ్మం,వినోద్ బ్రహ్మముల సహకారంతో నూతనంగా ప్రతి ష్ఠించబడిన శ్రీ కామాక్షి సమేత అమరేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాని కి దాతల ఆహ్వానం మేరకు హాజరై స్వామివార్లకు దర్శించుకున్న ఎంపీటీసీ ఆ కుపాటి వెంకటేష్ మరియు మిత్రులు పాల్గొన్నారు.

# పామూరు నూతన సి ఐ గా




పామూరు నూతన సి ఐ గా మాకినేని శ్రీనివాసరావు


పామూరు, నవంబర్ 1, క్రైం కౌంటర్ పామూరు నూతన సర్కిల్ ఇన్స్పె క్టర్ గా మాకినేని శ్రీనివాసులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. వీరు బాపట్ల డిస్టిక్ క్రైమ్ నుంచి బదిలీపై వచ్చారు. పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు సి ఐ కి స్వాగతం పలికారు.

# 2030లో స్టార్ట్ చేద్దామా...?

సూపర్ స్టార్ మహేష్ బాబు, రాజమౌళి కాంబోలో వస్తున్న 'SSMB 29' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. నవంబర్ లో అప్డేట్ వస్తుందని రాజ మౌళి ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై మహేష్ బాబు సోషల్ మీడియా లో సరదాగా సెటైర్లు వేస్తూ అప్డేట్ కోసం జక్కన్నపై ఒత్తిడి తెచ్చారు. ఫ్యాన్స్ ని టీజ్ చేస్తూ ఈ క్రమంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ లీకులపై వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణ వైరల్ అవుతోంది. యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా 'SSMB 29'. ఇది వర్కింగ్ టైటిల్ మాత్రమే. సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న ఈ గ్లోబ్ ట్రాటర్ అసలు టైటిల్ కోసం అంతా ఎదురు చూస్తున్నారు. మహేష్ ఫస్ట్ లుక్ కోసం ఫ్యాన్స్ కళ్లు కాయలు కాచేలా వేచి చూస్తున్నారు. ఇలాంటి టైంలో మహేష్, రాజమౌళి సోషల్ మీడియాలో యాక్టీవ్ అయిపోయారు. ఒకరిపై ఒకరు సెటైర్లు వేసుకుంటూ కాసేపు ఫన్నీ ట్వీట్ వార్ చేసుకున్నారు.



'SSMB 29' సినిమాకి సంబంధించిన అప్డేడ్ నవంబర్ నెలలో వస్తుందని మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి ప్రకటించారు. ఆయన చెప్పిన నవంబర్ రానే వచ్చింది. #noveMBer-willbehiSStoRic, #noveMBer అంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ మొదలైంది. అప్డేట్ ఎప్పుడు అంటూ అభిమానులు పోస్టులు పెడుతున్నారు. మహేష్ బాబు కూడా ఇప్పుడు వారితో జాయిన్ అయిపోయారు. ''ఆల్రెడీ నవంబర్ వచ్చేసింది'' అంటూ జక్కన్నకు గుర్తు చేశారు. అప్డేడ్ ఎక్కడ అంటూ ఎక్స్ లో నిలదీశారు.రాజమౌళి ఏమన్నా తక్కువ తిన్నారా. ''అవును.. నవంబర్ వచ్చింది. ఈ నెలలో ఏ సినిమాలకి రివ్యూ ఇద్దాం అనుకుంటున్నావు?'' అంటూ మహేష్ బాబు ట్విట్టర్ రివ్యూలపై సెటైర్లు వేశారు. దానికి మహేష్ స్పదిస్తూ.. ''మీరు ఎప్పటి నుంచో తయారు చేస్తున్న మహాభారతం సినిమాకి ఇస్తాను'' అంటూ రివర్స్ పంచ్ వేశారు. ''ముందుగా, నవంబర్‌లో మీరు మాకు ఏదో హామీ ఇచ్చారు. దయచేసి మీ మాట నిలబెట్టుకోండి'' అన్నారు. ''మహేష్, ఇప్పుడే కదా మొదలైంది. నెమ్మదిగా మేము ఒక్కొక్కటిగా వెల్లడిస్తాము'' అని జక్కన్న బదులిచ్చారు.రాజమౌళి ట్వీట్ పై మహేష్ రియాక్ట్ అవుతూ.. ''ఎంత నెమ్మదిగా ఇస్తారు సార్? 2030లో స్టార్ట్ చేద్దామా?'' అని ప్రశ్నించారు. అక్కడితో ఆగకుండా ''మీ సమాచారం కోసం, మన దేశీ పాప ప్రియాంక చోప్రా జనవరి నుంచి హైదరాబాద్ లోని ప్రతి వీధిలో తన ఇన్‌స్టా స్టోరీలను పోస్ట్ చేస్తోంది'' అంటూ గ్లోబల్ బ్యూటీని మధ్యలోకి లాగారు. దానికి ప్రియాంక స్పందిస్తూ ''హలో హీరో.. సెట్‌లో నువ్వు నాతో పంచుకునే కథలన్నీ నేనే లీక్ చేయాలనుకుంటున్నావా? మైండ్ లో ఫిక్స్ అయితే బ్లైండ్ గా ఏసేస్తా'' అంటూ మహేష్ స్టైల్ లో రిప్లై ఇచ్చింది. ''ప్రియాంక చోప్రా నటిస్తుందనే విషయాన్ని నువ్వు ఎందుకు బయటపెట్టావ్ మహేష్. నువ్వు సర్ప్రైజ్ ని నాశనం చేసావ్'' అని రాజమౌళి పోస్ట్ చేశారు. దానికి మహేష్ బదులిస్తూ ''సర్ప్రైజా?.. మీ ఉద్దేశ్యంలో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ఒక సర్ప్రైజ్ అని చెప్పాలనుకుంటున్నారా?'' అని మరో లీక్ ఇచ్చేశారు.



దీంతో పృథ్వీరాజ్ రియాక్ట్ అవ్వాల్సి వచ్చింది. ''రాజమౌళి సార్. నేను ఇలాగే హైదరాబాద్ వెకేషన్ కి తిరిగితే, నా ఫ్యామిలీ నన్ను అనుమానించడంస్టార్ట్ చేస్తారు'' అంటూ తన బాధ చెప్పుకున్నారు. ''మహేష్.. ఇప్పుడు నువ్వు అన్నీ నాశనం చేశావు'' అంటూ రాజమౌళి కోపగించుకున్నారు. దానికి మహేష్ స్పందిస్తూ.. ''సరే ఒక సంధి చేసుకుందాం. ఇప్పటికే అందరికీ తెలిసిన ఏదో ఇక విషయాన్ని రేపు ప్రకటించండి. మీరు ఇప్పటికీ దాన్ని సర్ప్రైజ్ అని అనుకుంటే'' అటూ వ్యగ్యంగా అన్నారు. ''డీల్ ఓకే'' అని జక్కన్న అక్కడే ఓ మెలిక పెట్టారు. ''అతిగా వ్యంగ్యంగా మాట్లాడినందుకు జరిమానాగా మీ ఫస్ట్ లుక్ విడుదలను ఆలస్యం చేయాలని నిర్ణయించుకున్నాను'' అంటూ ఫ్యాన్స్ ని దెబ్బ కొట్టారు. ఇలా ఫ్యాన్స్ ని టీజ్ చేస్తూ మహేష్ బాబు - రాజమౌళి తమ ట్వీట్లకి ఎండ్ కార్డు వేశారు. మహేష్ బాబు- రాజమౌళి సినిమాలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారనే విషయం మేకర్స్ ఇప్పటి వరకూ అధికారికంగా ప్రకటించలేదు. కానీ ప్రియాంక పెట్టే ఇన్స్టాగ్రామ్ స్టోరీలతో, పృథ్వీరాజ్ ఒడిశా షెడ్యూల్ లీకులతో అందరికీ తెలిసిపోయింది. దీన్ని ఉద్దేశించే జక్కన్నపై మహేష్ సెటైర్లు వేశారు. మహేష్ బాబు ఫస్ట్ లుక్ లేట్ గా ఇస్తానని చెప్పారు కాబట్టి, ముందుగా ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్రలకి సంబంధించిన అప్డేట్లు వస్తాయని తెలుస్తోంది. ఏదేమైనా సినిమాకి హైప్ ఎక్కించడంలో రాజమౌళి మాస్టర్ మైండ్ అనే చెప్పాలి. ఇప్పటికే 'SSMB 29' మూవీపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ఇప్పుడు ఎలాంటి అనౌన్స్ మెంట్ లేకుండానే కేవలం మహేష్ బాబు ట్వీట్లతో ఈ సినిమా గురించి డిస్కషన్ జరిగేలా చేశారు. దీంతో ఒక్కసారిగా ఈ చిత్రానికి సంబంధించిన హ్యాష్ ట్యాగ్స్ అన్నీ ట్రెండింగ్ లోకి వచ్చేశాయి. ఇప్పుడే ఇలా ఉంటే, రాబోయే రోజుల్లో రాజమౌళి ప్రమోషనల్ స్ట్రాటజీలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. రేపు వచ్చే అప్డేట్ ఏంటో తెలియదు కానీ.. ప్రస్తుతం మహేష్ - రాజమౌళి ట్వీట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# అచ్చియ్యమ్మగా జాన్వీ కపూర్





మెగాస్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' చిత్రంలో జాన్వీ కపూర్ 'అచ్చియ్యమ్మ'గా కనిపించనుంది. ఆమె డేరింగ్ విలేజ్ గర్ల్ గా, పెద్ది ప్రేయసిగా నటిస్తున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఉత్తరాంధ్ర నేపథ్యంలో స్పోర్ట్స్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రం మార్చి 27న విడుదల కానుంది.మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమె పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఈ విషయాన్ని ప్రకటించారు కానీ.. ఫస్ట్ లుక్ రిలీజ్ చెయ్యలేదు. తాజాగా జాన్వీ పాత్రకు సంబంధించిన వివరాలను అధికారికంగా వెల్లడించారు. ఆమె లుక్ ని రివీల్ చేశారు. పెద్ది' సినిమాలో అచ్చియ్యమ్మ అనే పాత్రలో జాన్వీ కపూర్ కనిపించనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ సందర్భంగా రెండు వేర్వేరు స్టిల్స్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆమె ఒక ఫైర్‌బ్రాండ్ అని పేర్కొన్నారు. పెద్ది ప్రేయసిగా, ఎవరికీ భయపడని డేరింగ్ విలేజ్ గర్ల్ గా ఆమె నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఓ పోస్టర్ లో జీపు మీదెక్కి రెండు చేతులెత్తి కాన్వాస్ చేస్తున్న జాన్వీ.. మరో పోస్టర్ లో మైక్ పట్టుకొని పాట పాడటానికి రెడీగా ఉన్న సింగర్ గా కనిపించింది. సెకండ్ పోస్టర్ లోని జాన్వీ లుక్ 'రంగస్థలం'లోని జిగేల్ రాణిని గుర్తు చేస్తోంది.




ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్‌లో స్పోర్ట్స్ కథాంశంతో 'పెద్ది' చిత్రాన్ని రూపొందిస్తున్నారు. కన్నడ నటుడు శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. మీర్జాపూర్ మున్నా భయ్యా, జగపతి బాబు ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న ఈ పాన్ ఇండియా సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది.

# నిమిషంలో మలుపు తిప్పిన ఫజల్




పీకేఎల్ 2025 విజేతగా దబాంగ్ ఢిల్లీ నిలిచింది. శుక్రవారం చివరి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్‌లో పుణేరి పల్టాన్‌ను 31-28 తేడాతో ఓడించింది. దీంతో తన ఖాతాలో రెండో ప్రొ కబడ్డీ లీగ్ టైటిల్ ను వేసుకుంది. చివరి వరకు పోరాడిన పుణేరి పల్టాన్.. గెలుపు గీతను మాత్రం దాటలేకపోయింది. దబాంగ్ ఢిల్లీ తరఫున నీరజ్ నర్వాల్(9), అజింక్యా పవార్(6) సత్తా చాటారు.ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్ విజేత ఎవరో తేలిపోయింది. శుక్రవారం ఢిల్లీ వేదికగా జరిగిన ఫైనల్‌లో పుణేరి పల్టాన్‌ను ఓడించిన దబాంగ్ ఢిల్లీ .. పీకేఎల్ 2025 విజేతగా నిలిచింది. మొత్తంగా రెండోసారి పీకేఎల్ టైటిల్ సాధించింది. చివరి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో దబాంగ్ ఢిల్లీ 31-28 తేడాతో పుణేరి పల్టాన్‌ను ఓడించింది. ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్ ఫైనల్ ఆద్యాంతం ఉత్కంఠ భరితంగా సాగింది. ఆధిపత్యం పదేపదే చేతులు మారిన ఈ మ్యాచ్.. అభిమానులకు అసలైన కబడ్డీ మజాను అందించింది. మ్యాచ్ ఆరంభం నుంచి ఆధిపత్యం చెలాయించిన దబాంగ్ ఢిల్లీ సెకండాఫ్‌లో మాత్రం తడబడింది. అనవసర ట్యాకిల్స్‌తో పాటు పేలవ రైడ్స్‌తో పుణేరి పల్టాన్ కు పాయింట్స్ సమర్పించుకుంది. దీంతో అనూహ్యంగా పుణేరి పల్టాన్ రేసులోకి వచ్చింది.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at Crime Counter Office, Opp Parivarthana school, Narasaraopate Road, Sattenapalle, AP. 522403. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250.
Ph:9849707349 email:kvp6858@gmail.com